Vol III
No 3

4th March 1959
( Wednesday )

ANDHRA PRADESH LEG...
5 JAN
HYDERA...

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

### Part I — Questions and Answers

★

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions . . | 67—87 |

PRINTED BY SHIVAJI PRESS, SECUNDERABAD
FOR THE DIRECTOR, GOVT PRINTING PRESS HYDERABAD

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[PART I — QUESTIONS AND ANSWERS]

OFFICIAL REPORT

---

Thirty Seventh day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 4th March, 1959.*

The House met at Half Past Eight of the Clock.

[*Mr. Speaker in the Chair*]

## ORAL ANSWERS TO QUESTIONS

### *Atlas of Andhra Pradesh*

1196—

*(811) Q.—*Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli)* : Will the hon. Chief Minister be pleased to state :

Whether the Government propose to publish an Atlas of Andhra Pradesh containing physical and mineral details of each district ?

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)* : No, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా ! ఇదివరకు మన రాష్ట్రము మదరాసులో కలిసివుండగా ఒక అట్లాసు వేసినారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడడము వల్లను జిల్లాలు ఎక్కువగావున్నాయి. కాబట్టి జిల్లాల వివరములు సమగ్రముగా తెలిసేటట్లుగా అట్లాసు ఏదైన ఒకదానిని తయారుచేయించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఇక్కడ జిల్లా గెజెటీర్లు అచ్చువేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: గెజట్లు వస్తున్నవి. ఆ గెజట్ల పత్రికలో ప్రకటించినవి ఒక అట్లాసు అచ్చువేయడమును గురించి అడిగినాను Physical features కూడ తెలిసేటట్లుగా అట్లాసు అచ్చువేయిస్తే జిల్లాలలో విద్యార్థులకు బాగా తెలుసుకోవడానికి కూడ చాల ఉపయోగకరముగా వుంటుంది. ప్రస్తుతము మద్రాసుకు సంబంధించిన వివరములే విద్యార్థులకు ఎక్కువగా తెలుస్తున్నవి. తెలంగాణాకు సంబంధించిన వివరములు ఆంధ్ర విద్యార్థులకు, ఆంధ్రకు సంబంధించిన వివరములు తెలంగాణా విద్యార్థులకు తెలియకుండా వున్నవి. అందుచేత ఈ వివరములన్నీ సమగ్రముగా తెలిసేటట్లుగా ఒక Combined Atlas అచ్చువేయించడానికి కృషి చేస్తుందా ప్రభుత్వము?

శ్రీ యన్. సంజీవరెడ్డి: జిల్లాలకు సంబంధించిన physical featuresతో ఒక Stastical Atlas అచ్చువేయుచున్నాము. మరియు mineral wealth కు సంబంధించిన వివరములతో మరొక అట్లాసుకూడ అచ్చువేయించ బడుతున్నది.

## *Allotment of Government Quarters at Malakpet for High Court Employees*

1197—

*(1309) Q. — *Sri Pillalamarri Venkateswarlu (Nandigama) Sri Vavilala Gopalakrishnayya*: Will the hon. Chief Minister be pleased to state:

(a) whether the employees working in the High Court were allotted Government quarters at Malakpet during June, 1958, and

(b) if so, how?

*Sri N. Sanjeeva Reddy* (a) Yes, Sir.

(b) The allotment of houses at Malakpet was made according to the following general principles laid down by the Government. The Superintendents quarters were allotted to those Non-gazetted Officers who were drawing a pay of Rs. 190 p. m. and above; clerks, quarters to those drawing less than Rs 190 p. m. The peons quarters were allotted to Class IV employees. The allotments were made primarily to those living in the Industrial Labour or Low Income Group Housing colonies in the City.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా! ఈ సందర్భములో ఫలానా విధముగా allotment జరగాలని G. O. (Govt. Order) ఏదైన జారీచేశారా? ఆ order సరిగ్గా అమలుజరుపబడలేదనిన్నీ, violate చేయడము జరుగుచున్నదనిన్నీ ప్రభుత్వానికి విజ్ఞప్తులు ఏమైనా వచ్చినవా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఈ ఇండ్లు కేటాయించడము ఒక general policy ప్రకారము జరుగుతున్నది. అది ఏమిటో చదివి వినిపించాను. ఆ general policy ప్రకారమే జరుగుతున్నది. నేను అనుకుంటున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా ! ఆ Government orders violate చేస్తున్నట్లు petitions ఏమైనా ప్రభుత్వానికి వచ్చినాయా? అని అడుగుతున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి : Violation జరుగుతున్నట్లు petitions ఏమైనా వచ్చాయేమో నాకు తెలియదు. ఆ సంగతి యింతవరకు నా దృష్టికి రాలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా ! మలక్ పేటలో యిండ్లు కేటాయించడములో ఒక general policy ప్రభుత్వమువారు పాటిస్తున్నారని చెప్పుచున్నారు. కాని ఆ G O సరిగా అమలుజరుపబడటలేదని ప్రభుత్వానికి petitions ఏమైన వచ్చినవా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అడిగిన ప్రశ్ననే వావిలాల గోపాలకృష్ణయ్యగారు repeat చేస్తున్నారు. తమ లెక్కలో జమ వేసుకుందామని వారి వుద్దేశ్యము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ముఖ్యమంత్రిగారే ఆపని చేయవచ్చు. నాకు అవసరము లేదు

మిస్టర్ స్పీకర్ : లెక్కలమాట వదిలిపెట్టండి. వారి నోటీసులోనికి రాలేదని ముఖ్యమంత్రిగారు చెప్పినారు దీనిపై చర్చ అనవసరము.

*Sri S Ranganatha Mudaliar (Ramakrishnarajupete)* Sir, Is it a fact that some quarters have been occupied by Gazetted Officers much to the disadvantage of the Non-gazetted Officers ?

*Sri N Sanjeeva Reddy :* That is in other colonies, where, I am told, one or two Deputy Secretaries are occupying the quarters but not in Malakpet colony to which the question pertains When an Officer is transferred from one place to another, he will not be able to get a house immediately he comes. Therefore, I am told, that one or two quarters in the other colonies are occupied by Officers of the rank of Deputy Secretaries. Even, that matter did not come to me as a complaint. When the Officers concerned get houses outside, they have to move out

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్): అధ్యక్షా, ఈ houses allotment bachelors కంటె కుటుంబీకులకు ఎక్కువ preference యివ్వవలెనని వున్నది. మరియు ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత, ఆంధ్ర ప్రాంతము నుంచి వచ్చినవారికి ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలని సూచించారు. ఆ orders ను violate చేసి ముందుగా వచ్చినవారికి లేకుండా తరువాత వచ్చినవారికి కేటాయించడము, bachelors కు కేటాయించడము జరుగుతున్నది. దీనిని rectify చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: I must, after all, get some information to accept it. దీని ఒప్పుకోవడానికి నాదగ్గర information లేదు. Bachelors కంటె కుటుంబాలతో వచ్చినవారికి preference యివ్వవలసినదే. కాని సాధారణముగా కుటుంబాలను వదిలివచ్చి, యిండ్లు దొరికిన తక్షణమే పిల్చుకొని వస్తున్నారు. ఏమైనా నా దృష్టికి వస్తే పరిశీలించడానికి వీలు వుంటుంది.

## *Issue of Mulki Certificate*

1198—

*(2575) Q.— *Smt. T. Lakshmikantamma (Khammam-general)*: Will hon. the Chief Minister be pleased to state:

(a) whether any new instructions have been issued by the Government regarding procedure for granting mulki certificates; and

(b) whether any representation has been received by the Government in this regard, if so, the action taken thereon?

*Sri N. Sanjeeva Reddy*: (a) No, Sir.

(b) No, Sir.

## *Application of Land Ceiling in Mulgu Taluk*

1199—

*(2522) Q.— *Sri S. V. K. Prasad [Put by Sri K. L. Narasimha Rao]*: Will the hon. Minister for Revenue be pleased to state:

(a) how much land was available to which land ceiling provision was applied in Mulug Taluk, Warangal District under section 53 (c) of Hyderabad Tenancy and Agricultural Lands Act, 1950; and

(b) how much land under ceiling available for distribution?

*The Minister for Revenue (Sri K. Venkata Rao)*: (a) and (b) The land declared to be available for being taken over by Government in Mulug Taluk is 810 converted dry acres, but so far no land has actually been taken over by the Government for distribution.

(ఎ), (బి) : మునుగు తాలూకాలో surplus land క్రింద యింతవరకు declare చేయబడింది 810 converted dry acres ఇంతవరకు ఆభూమి స్వాధీనము చేసుకొని యితరులకు పంచిపెట్టడము జరుగలేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు : 15 (ఎ) క్రింద ఒక్క మునుగు తాలూకాలోనేనా లేక యితర ప్రాంతాలలో కూడ అమలు జరుపబడినదా ?

శ్రీ కె. వెంకటరావు : అసలు అమలుజరుపడము ఖమ్మము జిల్లాలోని ఒక్క మునుగు తాలూకాలోనే.

శ్రీ కె. యల్. నరసింహారావు : మంత్రిగారిచ్చినటువంటి లెక్క ప్రకారము 800 dry acres అని చెప్పినారు. ఆ భూమును పంచిపెట్టే ఆలోచన ఏమైనావున్నదా ?

శ్రీ కె. వెంకటరావు : ఇది పూర్తిగా అమలులోనికి రావడముతోనే పంచిపెట్టడము జరుగుతుంది.

## *Supply of Power to Well Irrigation in Darsi Taluk*

1200—

*(1349) Q.— *Sri S. Kasi Reddy (Podili)*: Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether there is any scheme for supplying power to well irrigation in Darsi taluk, Nellore district ; and

(b) if so, when it will be implemented ?

*The Minister for Irrigation and Power (Sri J. V. Narsinga Rao)*, (a) No, Sir

(b) Does not arise.

శ్రీ యస్. కాశిరెడ్డి : మార్చి నెలలో విద్యుచ్ఛక్తి అక్కడకు supply చేసినారు. అక్కడ ఒక Supervisor గారు వున్నారు. వారికి పని చెయ్యడము లేకుండా వున్నది. Estimates వేయడము తప్ప వేరే పనిలేదు. దర్శి తాలూకాకు వారిని నియమించి యీ స్కీముకు కావలసిన estimates తయారు చేయించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు : Estimates మాత్రము పూర్తికాలేదు. అవి పూర్తిఅయిన తరువాత అమలు జరిపించే విషయము ఆలోచించవచ్చును.

## Local Development Works for Kotalapalli Village

1201—

*(2506) Q — *Sri M Satyanarayana Raju [Put by Sri A Yeruku Naidu] (Salur-General)* Will the hon Minister for Planning be pleased to state:

the amount sanctioned by way of Central Grant under Local Development Works for Kotalapalli village, Anantapur district for the construction of a school building and the roads?

*The Minister for Plannings & Development (Sri V B. Raju)*: Under the Local Development Works Programme a total Central Grant of Rs 19,242 was sanctioned for Kottalapalli Village for the construction of a school building and an approach road The Central Grant for the School building was Rs 9,742 and Rs. 9,500 for metalling the road.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా! Local Development Works క్రింద school building కు 9 వేలు, రోడ్డుకు 9 వేలు కేటాయించారని మంత్రిగారు చెప్పినారు L D Works క్రింద 10 వేలు కంటే ఒక గ్రామానికి ఎక్కువ యివ్వకూడదనే నియమ మేదైనా వుందా?

(శ్రీ) వి. బి. రాజు: ఆవిధమయిన నియమము వున్నది. కాని యీ case లో exceptional గా రు. 10,000 యివ్వడము జరిగింది,

## Supply of the Road Transport Buses

1202—

*(1751) Q — *Sri G Ramulu (Huzurabad-Reserved) Sri Chokka Rao (Indurti) and Smt. T Lakshmikanthamma* Will the hon Chief Minister be pleased to state:

(a) the name of the firm supplying the Road Transport Buses to the Government, and

(b) the number of buses purchased yearly by the Government?

*Sri N. Sanjeeva Reddy*: (a) M/s. Ashok Leyland Ltd., Madras and M/s. Tata Locomotive and Engineering Company Ltd., Jamshedpur are supplying buses to the Andhra Pradesh State Road Transport Corporation.

(b) The Andhra Pradesh State Road Transport Corporation purchased 15 Leyland Comets, and 30 Tata Mercedes Benz vehicles during 1957—58 and 60 Leyland Comets and 40 Mercedes Benze vehicles during 1958—59.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: ఆ పరిశ్రమ మన ఆంధ్ర దేశములో ఎక్కువగా అభివృద్ధి చెందే అవకాశమున్నది. అందుచేత body building మన రాష్ట్రము లోనే తయారయేటట్లు State Corporation వారికి ఆదేశము యివ్వవచ్చును.

శ్రీ యస్. సంజీవరెడ్డి: ఇది body building కు సంబంధించిన విషయము కాదు. Trucks కు సంబంధించిన విషయము. Body building మన రాష్ట్రములోనే జరుగుచున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఇప్పుడు trucks రెండు company లలో నుంచి కొంటున్నామని చెప్పినారు. వారు సరియైన ధరకే, అంటే విదేశాలనుంచి దిగుమతిఅయ్యే ధరకు తక్కువగానే supply చేస్తున్నారా? లేక ఎక్కువధరకు యిస్తున్నారా?

శ్రీ యస్. సంజీవరెడ్డి: నేను correct గా చెప్పలేను. కాని చాలా కంపెనీలనుంచి కొనడమువల్ల చాలా ఇబ్బంది వున్నది. మనము వేర్వేరు కంపెనీలనుంచి తెచ్చుకొంటే Spare parts చేసుకోవడానికి గాని, repairs చేసుకోవడానికి గాని అవకాశముండదు. రెండు లేక మూడు కంపెనీలనుంచి మాత్రమే కొంటే repairs చేసుకోడానికి, workshops పెట్టుకొనడానికి అవకాశముంటుంది. సాధారణముగా యిటువంటి technicalities కొన్నివుంటవి. నాకు వున్న knowledge తో మాత్రము నేను పై వివరములు చెబుతున్నాను. అందుచేతనే 2 లేక 3 types తెప్పిస్తున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: 2, 3 రకాలవి తెప్పిస్తాము అని చెప్తున్నారు. బాగానేవుంది. మనము direct గా కంపెనీలనుంచి తెప్పించుకొంటే ఇంకా చవకగా వచ్చే అవకాశము వుంటుందికదా. అట్లు తెప్పించు ఏర్పాటు చేయకూడదా?

శ్రీ యస్. సంజీవరెడ్డి: వీరే ఆ కంపెనీలకు పెద్ద ఏజంట్లు అను కొంటాను. నాకు అంతకంటె ఎక్కువ తెలియదు. జంషడ్‌పూరులో వున్న టాటావారు, Leylands వారు ఈ కంపెనీలయొక్క పెద్ద ఏజంట్లు ఇండియాలో వీరిద్దరే అక్కడ నుంచి parts తెప్పించి తయారుచేస్తున్నారు.

శ్రీ యమ్. హరిశ్చంద్రప్రసాద్ (తిరువూరు): అధ్యక్షా! ఎక్కువ మొత్తముమీద బస్సులు కొంటూ వుండడమువల్ల price list లో rebate ఇస్తున్నారా? అది మన Corporation కి వర్తింపచేస్తున్నారా?

శ్రీ యస్. సంజీవరెడ్డి: అధ్యక్షా! నేను deal చేస్తున్న subject

అయితే చెప్పలేను ... Corporation కు సంబంధించినది. Information సంపాదించి చెప్పుకొంటాను. ఇంతకుముందు ఎక్కడ కొన్నాము? ఏమి కొన్నాము? అని అనుకుని files నాదగ్గర వస్తావుండేవి. కాని ఇప్పుడు touch లో లేను. పూర్తి వివరములు నాకు తెలియవు.

శ్రీ పి. బాపయ్య (తిరుపూరు): అధ్యక్షా! Leyland buses కొనేటప్పుడు private owners డబ్బు మొత్తము అంతా ఒకసారి ఇవ్వక, కొంత కొంత ఇస్తారు. ప్రభుత్వమువారు ఒకసారి ఇస్తున్నారా? లేక వాయిదాల పద్ధతిని చెల్లిస్తున్నారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: వ్యాపారస్థులు అట్లా చెయవచ్చును. కాని గవర్నమెంటుకు అది కూడదు. వడ్డీకి వడ్డీ కట్టుకొనవలసి వస్తుంది. I don't think that the Government should do that.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి): అధ్యక్షా! ఈ టాటా మెంబెస్ బస్సులు ఆంధ్ర ప్రదేశ్ లో వున్నవారి ఏజంట్లు ద్వారా కొంటున్నారా? లేక direct గా కంపెనీతో contract చేసుకొంటున్నారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: పెద్ద purchases కాబట్టి ఎప్పుడూ direct గా కంపెనీతో contract చేసి కొంటూవుంటారు.

*Sri S. Ranganatha Mudaliar* Are these buses supplied on tenders called for or are they purchased directly?

*Sri N. Sanjeeva Reddy* · Every type of bus has got certain specifications. There is no question of tenders If we want Mercedes Benz we have got to go to a particular company. Similarly if we want Leyland we have to go to a particular Company. There is no alternative.

## *House-breaking and Dacoity in Bhadrachalam and Nugur Taluks*

1203—

*(2027) Q.— *Srimathi P. Vani Ramana Rao* (*Bhadrachalam-Reserved*) : Will the hon. Chief Minister be pleased to state :

(a) the number of cases of house-breaking and dacoity reported during 1957–58 and 1958–59 in Bhadrachalam and Nugur taluks ; and

(b) the number of them detected and convicted?

*Sri N. Sanjeeva Reddy* (a) and (b) It is presumed that the Member desires to have information regarding the number of cases year-war No cases of Dacoity were reported in Bhadrachalam and Nugur Taluks during 1957–58 and upto January, 1959.

| Bhadrachalam Taluk | Reported. | Detected | Convicted | Pending trial |
|---|---|---|---|---|
| 1957 | 12 | 7 | 6 | — |
| 1958 | 14 | 7 | 3 | 4 |
| 1959 (upto January) | — | — | — | — |
| Nugur Taluk | | | | |
| 1957 | 3 | 3 | 3 | — |
| 1958 | — | — | — | — |
| 1959 (upto January) | — | — | — | — |

## *Murder in Madhira Town*

1204—

*(2418) Q.— *Sri N Peddanna* (*Khammam-Reserved*) Will the hon Chief Minister be pleased to state ·

(a) whether it is a fact that one, Samineni Venkatanarasayya has been murdered in the first week of December 1958 in Madhira town of Madhira taluk and Khammam District,

(b) if so, whether the Government have arrested the culprit;

(c) whether the Sub Inspector of Police of the said place has been transferred immediately to some other district, as a special officer; and

(d) if so, the date of the said murder and the date of transfer of the said police officer, respectively ?

*Sri N. Sanjeeva Reddy :* (a) and (b): The member is presumably referring to the murder of one Nune Venkatanarasayya, a resident of Venkatapuram village of Madira Taluk that occurred but not Samineni Venkatanarasayya, on the evening of 30th November, 1958. If so, the matter is subjudice, because it is in a court.

(c) The answer is in the negative.

(d) Does not arise.

(శ్రీ) యన్. పెద్దన్న: అధ్యక్షా! తెలుగులో చెప్పితే బాగుంటుంది.

(శ్రీ) యస్. సంజీవరెడ్డి: ఎ) (బి) అడిగిన ప్రశ్నలోని సామిరెని వెంకటనరసయ్య కార్యదర్శిగా నూనె వెంకటనరసయ్యను murder చేసినారు. 30 తేదీ నవంబరు నాడు జరిగింది ఈ case కోర్టులోవుంది. కాబట్టి మనము దీని విషయము చర్చించరాదు.

(సి) కాదు,

(డి) లేదు.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా! (c) కి సమాధానము చెప్పుతూ "whether the Sub-Inspector of Police of the said place has been transferred immediately to some other district as a Special Officer... .." Special Officer గా కాకపోయినా transfer జరిగినదా?

(శ్రీ) యస్. సంజీవరెడ్డి: ఈ murder జరుగకముందే transfer కు orders issue చేశారు. నిజామాబాదు జిల్లాలో ఏదో enquiry చేయుటకు special duty మీద పంపబడ్డాడు. 30 వ తేదీనాడు murder జరిగింది. అతనికి transfer orders 21-11-58 నాడు issue చేశారు. ఈ రెండింటికి కుదరలేదు.

## *Post of Touring Veterinary Asst. Surgeon in Bhadrachalam.*

1205—

*(2063) Q. *Smt P Vani Ramana Rao:* Will the Hon. Minister for Agriculture be pleased to state.

(a) whether it is a fact that the post of Touring Veterinary Assistant Surgeon in Bhadrachalam has been vacant since a long time; and

(b) if so, when it will be filled up?

*The Minister for Agriculture (Sri. P Thimma Reddy):* (a) Yes. The post of Touring Veterinary Assistant Surgeon was vacant from August 1957 to the end of September, 1958.

(b) A Veterinary Assistant Surgeon was posted on 17-9-58.

(ఎ) అవును. ఈ Touring Veterinary Assistant Surgeon 1957 ఆగస్టునుంచి 1958 సెప్టెంబరు వరకు అక్కడ లేదు.

(బి) 17-9-58 న అక్కడకు ఒక Veterinary Assistant Surgeon ను post చేసినారు.

శ్రీమతి వి. నాగరత్నమ్మ (భద్రాచలం-జనరల్): అధ్యక్షా! ఈ touring veterinary surgeon. stationary surgeon. వీరు భద్రాచలము లోనే వుంటున్నారు అక్కడ stationary surgeon ఎట్లాగు వుంటున్నారు కనుక touring surgeon ను పశువులు ఎక్కువగా వున్న మరొక ప్రదేశమునకు మార్చ డానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి: ఈ విషయము తెలియపరచినందుకు అభినందన వెంకటా క్రమములో వుండే ఆఫీసరు భద్రాచలము తాలూకా కూడ చూస్తారని చెప్పారు. భద్రాచలం అసిస్టెంటు డాక్టరు లేనప్పుడు అక్కడ ఒక live stock inspector ఆ పని చూస్తావున్నారు

Question No. 1206 was not put as the Member was absent. This question was printed at the end.

## *Government Colleges of Fine Arts.*

1207—

*(2104) Q. *Sri S. Narayanappa* (*Gooty-General*) : Will the hon. Minister for Education be pleased to state :

(a) the number of Government Colleges of Fine Arts in the State and their location,

(b) the various fine arts taught therein; and

(c) the annual expenditure incurred on each of these colleges?

*Sri S. B. P. Pattabhi Rama Rao* : (a) There is only one Government college of Fine Arts and Architecture in the State and it is located at Hyderabad.

(b) 1 Drawing and painting,

2. Modelling and sculpture;

3. Commercial Arts,

4. Applied Design;

5 Architecture; and

6. Drawing and Manual Teachers' Training Course

| | |
|---|---|
| (c) 1955–56 | Rs 1,51,387–94 |
| 1956–57 | Rs. 1,63,696–65 |
| 1957–58 | Rs. 1,96,614–41. |

శ్రీ యస్. నారాయణప్ప: అధ్యక్షా! ఈ లలిత కళలకు సంబంధించిన కాలేజీని ఆంధ్ర ప్రాంతములో నెలకొల్పే ప్రయత్నము ప్రభుత్వము చేస్తుందా?

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు: ప్రస్తుతానికి అటువంటిది ఏమీ లేదు.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి: రాజమండ్రిలోవున్న రామారావు స్కూలు ఆఫ్ ఆర్ట్సుకు ప్రభుత్వము contributions ఇస్తున్నదా? దీనిని ప్రభుత్వము తీసుకొనే ఆలోచనలో వుందా?

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు: ప్రత్యేక ప్రశ్నగావేస్తే సమాధానము చెప్పగలను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ: ఒక లలిత కళాశాలను తిరుపతిలో అయినా పెట్టడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: అటువంటి ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ప్రస్తుతము ఏమీ లేదు.

శ్రీ యమ్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడ్): అధ్యక్షా! విద్యాశాఖా మంత్రిగారు ప్రస్తుతానికి ఏమీ లేదని అన్నారు. ప్రస్తుతము అంటే 10 లేక 15 రోజుల వరకు లేదా? లేక మొత్తము మీద లేదా? చాల అవసరమని చాల మంది చెప్తున్నారు. అందుచే త్వరలోనే పెట్టే ఏర్పాటు చేస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు: కనుచూపు మేరలో కనుపించడము లేదు.

## *Bifurcation of the Panchayat Board of Mannepalli.*

1209—

*(1350) Q. *Sri S. Kasi Reddy*: Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether the Government received any representation from the public for the bifurcation of the Panchayat Board of Mannepalli, Darsi taluk, Nellore district;

(b) if so, when the Government propose to bifurcate the same, and

(c) if not, the reasons therefor?

*The Minister for Local Administration & Labour (Sri D. Sanjivayya)*: (a) The answer is in the affirmative.

(b) and (c) Under section 3 of the Madras Village Panchayats Act, 1950, the Inspector General of Local Administration is the competent authority to constitute or bifurcate the Panchayats in ex-Andhra areas, and the Government have got revisional powers only under Section 128 of the said Act, on the orders passed by the Inspector General of Local Administration Hence the Inspector General of Local Administration has been asked to take necessary action in the matter.

శ్రీ ఎస్. కాశిరెడ్డి: రెండు పెద్దగ్రామాల మధ్య తగవులు వస్తున్నాయి. దీనిని త్వరగా "బైఫర్కేటు" చేస్తే తగవులు పరిష్కారం కావడానికి అవకాశం ఉంది. కాబట్టి త్వరగా "బైఫర్కేట్" చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారు order పంపుతారా?

శ్రీ డి. సంజీవయ్య: 26-9-58 న మాకు "బై-ఫర్కేషన్" కొరకు representation వచ్చింది "ఈ విషయంలో చేయడానికి మాకు అధికారాలు లేవు. Section 3 క్రింద మీకు అధికారం ఉన్నది. కాబట్టి మీరే చేయండి" అని Inspector-General కు పంపించాము. వారు pass చేసిన order మీద ఎవరికైన grievances ఉంటే section 128 క్రింద ప్రభుత్వానికి revision కొరకు దరఖాస్తు పెట్టుకోవచ్చు.

శ్రీ ఎస్. కాశిరెడ్డి: I. G. గారికి పంపిన తరువాత, ఇప్పుడేమీ ఎన్నికలు జరగడానికి అవకాశం లేదని ఇటీవలె జరిగాయి కాబట్టి ప్రస్తుతం ఏమీ చేయ నవసరం లేదని చెప్పారు ఎన్నికలు ఇప్పుడు జరగవలెనని అవసరంలేదని నేను అంగీకరిస్తున్నాను. Revision petition ప్రభుత్వానికి వచ్చింది, కాబట్టి "బై-ఫర్కేషన్" త్వరగా చేస్తే, ఎన్నికలు normal గా ఎప్పుడయినా జరుగుతాయి కాబట్టి ఆగకంగా చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి. సంజీవయ్య: Revision petition వచ్చిందేమో నాకు జ్ఞాపకం లేదు. వస్తే section 128 క్రింద పరిశీలన చేసి orders pass చేస్తాము.

శ్రీ ఎ. ఎరుకునాయుడు: పంచాయితీలను "బై-ఫర్కేటు" చేసేటప్పుడు Revenue unit ఒకటే అయినా, వేరువేరు గ్రామాలుగా ఉన్నప్పుడు; వేరు, వేరు గ్రామాలుగా "బై-ఫర్కేటు" చేయడానికి అవకాశం ఉంటుందా?

### *Panchayat of Kovurpalli.*

1210—

*(1565) (A) Q. *Sri B. Sankaraiah* (*Buchireddypalem-General*): Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether the panchayat of Kovurpalli, Podili taluk, Nellore district has been constituted,

(b) if not, the steps taken so far in the matter, and

(c) whether any proposal is under consideration of the Government to convert all the panchayats having a population of more than 5,000 into notified panchayats?

*Sri D Sanjivayya* (a) There is no Panchayat by name Kovurpalli in Podili taluk of Nellore District But there is a Panchayat in Kavali taluk of Nellore, and it has been constituted in 1958

(b) Does not arise

(c) The answer is in the negative

## *Water Supply Scheme to Mulug Panchayat.*

1211—

*(2530) Q. *Sri S V. K. Prasad (Put by Sri Vavilala Gopalakrishnayya)*: Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether the Government received any representation from the Mulug Panchayat Board, Warangal district, regarding the execution of Water Supply Scheme,

(b) whether the Government received any scheme and if so, what are the details of the scheme; and

(c) the steps the Government propose to take?

*Sri D. Sanjivayya*: (a) Yes

(b) & (c) The matter has been referred to the Chief Engineer, L. A. & P. H for remarks. Further action will be taken as soon as his reply is received.

ఈ Act లో ఏవిధంగా provisions ఉంటాయో వాటి ప్రకారం పోవలసిందే కాని, మా ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీల్లేదు.

## *Co-operative Credit Society, Vuyyur.*

1208—

* (909) Q.— *Sri V. Visweswara Rao*: Will the hon. Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that section 38 Enquiry has been imposed on Co-operative Credit Society, Vuyyur, Krishna District;

(b) if so, the details of the report, on the enquiry;

(c) whether it is a fact that the V. V. C. Bank and Krishna District Central Stores issued loan and Ammonium Sulphate respecti-

vely to the said Credit Society when the Society is under enquiry under Sec. 38, and

(d) if so, why the loan and ammonium sulphate were issued to the Vuyyur Society ?

*The Minister for Co-operation (Sri Mehdi Nawaz Jung)*: (a) Yes

(b) The report is about temporary misappropriation of funds by the Vuyyuru Multipurpose Co-operative Society.

(c) The Vijayawada Co-operative Central Bank issued some short term loans, but the Krishna District Cenral Stores (now called the Krishna District Co-operative Marketing Society) did not issue any ammonium sulphate or other manure after the enquiry was ordered

(d) The Vijayawada Co-operative Central Bank is generally issuing loans even to the societies against whom section 38 enquiries were pending on the score that members should not be penalised for wrongs done by the office bearers of the societies.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Temporary mis-appropriation జరిగి, ఆ సందర్భంలో విచారణ జరుగుతుండగా loans ఇవ్వడం ఎంతవరకు సబబైనది. ఇది వరకు ఇస్తున్నారని చెప్పారు; ఇటువంటి ఇతర cases లో ఇచ్చారా ?

*Sri Mehdi Nawaz Jung*: It is a matter of descretion of the Bank that the loan should be given for which the Society is responsible and this misappopriation would not upset working of the Society It is only a temporary phase.

*Sri V Visweswara Rao*: When the management has misappropriated the funds, how are they eligible to take other loans also? What guarantee is there that they will not misappropriate?

*Sri Mehdi Nawaz Jung*: We should always hope for the better.

*Sri Pillalamarri Venkateswarlu*: We may hope for the better always. That is there always When the management has misappro priated, what is the justification for granting additional loans ?

*Sri Mehdi Nawaz Jung*: Nobody has justified a bad action. The matter has been referred to the Public Prosecutor. The case is being dealt with.

*Sri Pillalamarri Venkateswarlu* · Is there prima facie case ?

*Mr Speaker* The matter is sent to the Public Prosecutor The matter is being dealt with through the Public Prosecutor

*Sri Pillalamarri Venkateswarlu* Is there is a prima facie case?

*Sri Mehdi Nawaz Jung* Sir, the Public Prosecutor is of the opinion that the fraud cannot be established and that the case is rather weak

*Sri V Visweswara Rao* · Before enquiry and before it was sent to the Public Prosecutor, there was a prima facie case. How is the Bank allowed such a loan?

(No answer.)

*Sri Pillalamarri Venkateswarlu:* May I know if the Government is prepared to send the matter to the Legal Department for expert opinion.

*Sri Mehdi Nawaz Jung:* Why not, yes.

శ్రీ పి. బాపయ్య. ఇప్పుడు సెక్షన్ 38 క్రింద enquiry చేయడంతో societies కి loans ఇవ్వకపోతే సభ్యులందరూ చాల బాధపడతారు గనుక అటువంటివి ఎప్పుడూ జరగకుండాను, సెక్షన్ 38 క్రింద enquiry ఉన్నప్పటికీ loans ఇవ్వవచ్చునని మంత్రిగారు order జారీ చేస్తారా?

*Mr. Speaker* చేసింది "Correct" అంటారు. He justifies the actionthat the members of the Society shoulp not suffer on account of the misconduct of certain individuals

శ్రీ కె. ఎల్. నరసింహారావు : Mis-appropriation చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడం కాని, suspend చేయడం కాని జరిగిందా?

*Sri Mehdi Nawaz Jung*. The Department has not finalised the action. The case is under consideration

## *Provincialisation of the Services of Highways Maistries.*

1212:—

*(2408) Q.— *Sri V. Visweswara Rao:* Will the hon. Minister for Communications be pleased to state:

Whether the Government propose to provincialise the services f oHighways Maistries.

*The Minister for Communications (Sri M. Narasinga Rao)* : In May, 1955, the Government of Andhra had provincialised 242 posts. The question of provincialising some more posts is being examined by the Government.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : 1956 లో 200 మంది మేస్త్రీలను పైగా జాతీయం చేశామంటున్నారు. ఈ కార్యక్రమాన్ని 2-3 సంవత్సరాలలో పూర్తి చేస్తామని అప్పుడు చెప్పారు. ఆ వాగ్దానం ప్రకారం చేయలేదు కాబట్టి, ఇప్పుడయినా అందరినీ తీసుకొనే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎమ్. నరసింగరావు : అదే చెప్పాను. List తెప్పించాము. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : రెండు సంవత్సరాల నుంచి చూశారు. ఇంకా ఎంత కాలం పడుతుంది?

శ్రీ ఎమ్. నరసింగరావు : దానివిషయం ఇప్పుడు నేను ఏమీ చెప్పజాలను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఆ principle accept చేసి 1956 లో 270 మందిని జాతీయం చేశారు. ఇంకా కొంతమంది చేయవలసి వారున్నారని అంగీకరించారు. ఇన్ని సంవత్సరాలు దీర్ఘంగా ఆలోచించడానికి major obstacles ఏమైనా ఉన్నాయా?

శ్రీ ఎమ్. నరసింగరావు : Obstacles ఏమీ లేవు. వారి services అన్నీ చూసి చేయవలసి ఉంటుంది. List తెప్పించి ప్రభుత్వం పరిశీలన చేస్తోంది. ఇంతకంటె ఎక్కువ information నేను చెప్పజాలను.

శ్రీ జి. నరసింహామూర్తి (అమలాపురం-జనరల్) : ఈ services ను జాతీయం చేస్తే; వీరిని అనంతపూరునుంచి, చిత్తూరునుంచి శ్రీకాకుళం బదిలీ చేసే అవకాశాలు ఉంటాయి. వీళ్ళందరు చిన్న, చిన్న జీతగాళ్ళు గనుక వీరికి అలాంటి ఇబ్బంది లేకుండా చేస్తారా?

శ్రీ ఎమ్. నరసింగరావు : ఈ ప్రశ్నకు సమాధానం లేదు.

శ్రీ షేక్ మౌలానా సాహెబ్ (ఉదయగిరి): Road Maistries చాల మందిని నిరుపేదలు, నిరుద్యోగులుగా చేశారు. రహదార్లు P. W. D. High Ways అని వేరుగా లేకుండా, ఎక్కడ ఖాళీలు వస్తే అక్కడ ఈ అనుభవం గల మేస్త్రీలను తీసుకొని, వారికి ఉద్యోగాలు కల్పిస్తారా?

శ్రీ ఎమ్. నరసింగరావు : అట్లాలేదు. High Ways ను P.W D. నుంచి complete గా వేరుచేశారు. ఈ రెంటికి staff వేరుగా, ఉన్నది కాబట్టి అక్కడి వారిని ఇక్కడకు, ఇక్కడి వారిని అక్కడకు తీసుకోవడానికి వీల్లేదు.

## *Village Pasture Lands.*

1213—

*(922) Q.— *Sri V. Visweswerwara Rao*: Will the hon. Minister for Local Administration & Labour be pleased to State

(a) whether it is a fact that a number of village panchayats have requested the concerned District Collectors during 1955–56 and 1956–57 for the handing over of village pasture lands (Grama Kathalu) porambokes and tanks under clause (4) of section 60 of the Madras Village Panchayats Act,

(b) the No. of petitions pending with various District Collectors,

(c) the No of village panchayats to whom the lands have been handed over,

(d) whether it has been brought to the notice of the Government by the Panchayat Boards that the said powers in the hands of District Collectors are preventing quick execution of work ; and

(e) if so, the action taken in the matter?

*Sri D. Sanjivayya :* (a) Yes, Sir.

(b) Nil.

(c) 11.

(d) Representations have been made on behalf of panchayats by Associations of Presidents of Panchayats of several districts that panchayats have not generally been able to exercice their powers effectively in view of the restrictions imposed under subsection (4) of section 60 of the Madras Village Panchyaat Act 1950.

(e) It is considered not desirable to give full powers to panchayats in repect of the control of all classes of village porambokes, as powers given under section 60 are considered enough.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : సెక్షన్ 60 క్రింద గ్రామాలలో ఉండే రహదార్లకు పనికివచ్చే పోరంబోకులను పంచాయితీలకు స్వాధీనపర్చమని జిల్లా కలెక్టర్లను అడిగినా స్వాధీనపరచడంలేదు. దీనిని గురించి అనేక అర్జీలు ప్రభుత్వానికి ఇవ్వబడ్డాయి. వాటిని గురించి general instructions ఏమైనా పంపిస్తారా?

శ్రీ డి. సంజీవయ్య : నిన్ననే మున్సిపాలిటీలకు, సంబంధించిన విషయాలను ఒక చిన్న conference లో చర్చించాము. అక్కడ ఒక నిర్ణయం తీసుకోవడానికి

అవకాశం కలిగింది. అటువంటి నిర్ణయాన్ని పంచాయితీల విషయంలో కూడ చేయాలనుకొంటున్నాము. వీలైనంత వరకు పంచాయతీలకు అధికారాలు ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : గ్రామాలలోని చెరువులపైన కూడ పంచాయితీలకు అధికారం ఇవ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ డి. సంజీవయ్య : ఆలోచిస్తాము.

శ్రీ పి. సుబ్బయ్య (పాతపట్నం-రిజర్వుడ్) : పంచాయితీలలోని పోరంబోకులు, తోపులు, చెరువులు మొదలైనవన్నీ ప్రభుత్వం తమకే ఇస్తుందని పంచాయితీలు ఆశిస్తున్నాయి. కాని మంత్రిగారు వాటిని రైతులకే ఇస్తామన్నట్లు తెలుపుతున్నారు. ఈ విషయంలో మా జిల్లాలో కూడ చాల ఆందోళనగా ఉన్నది. కాబట్టి—

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Section 60 క్రింద పోరంబోకులు వగైరాలను పంచాయితీలకు ఇచ్చే అధికారం ఉన్నదని చెబుతున్నారు. అసలు section 60 క్రిందే పంచాయితీలు ఏర్పడినవి. ఈ section లో పంచాయితీలకు ఉన్న అధికారాలను notification చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ డి. సంజీవయ్య : పంచాయితీ constitute అయినప్పుడే ఆ Act లోని అధికారాలన్నీ వారికి వస్తున్నాయి. మళ్ళీ notification చేయవలసిన అవసరం లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : జిల్లా కలెక్టరు ఇప్పుడు వాటన్నిటిని notify చేసి ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

శ్రీ డి. సంజీవయ్య : యోచించి అవసరమైతే notification జారీ చేస్తాము.

## *House Tax in Chirala.*

1214—

*(1051) Q. *Sri M. Nagi Reddy (Macherla)* : Will the hon. Minister for Local Administration & Labour be pleased to state :

(a) whether the Government received any petition from Sri R. Nagayya, and one hundred other persons of Chirala, Guntur District, in the month of March, 1956 requesting for cancellation of the licence fees levied on their houses by the Municipality ; and

(b) If so, the action taken thereon?

*Sri D. Sanjivayya.* (a) The answer is in the negative.

(b) Does not arise

## *Government Grants for Drinking Water Wells in Warangal District.*

1215—

*(2007) Q. *Sri S. V K. Prasad (Channur)*: Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

the villages of Warangal district in which Government granted money for drinking water-wells during 1956–57, 1957–58 and 1958–59 and the number in each village?

*Sri D Sanjivayya*: Nil.

శ్రీ వి. విశ్వేశ్వరావు : మంత్రిగారికి రాకపోయినా, department కు అయినా వచ్చిందేమో తెలుసునా?

శ్రీ డి. సంజీవయ్య : నేను చెప్పలేను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ప్రభుత్వం అని చెప్పబడుతున్న వారిలో ఎవరికైనా—I. G. కి గాని—petition వచ్చిందా? The question is whether the Government at least has received it.

*Mr. Speaker*: I. G. is not Government.

*Sri Pillamarri Venkateswarlu*: Secretaries, and heads of departments all constitute Government.

*Sri D. Sanjivayya*. Sometimes the Government will have to pass orders against the orders of the heads of Departments. Government has got certain powers. But we cannot say that heads of departments are Government.

*Mr. Speaker*: Heads of departments are different; they are of lower cadre etc., they do not form part of the Government.

## *Construction of Government High School Building at Nagarkurnool*

1206—

*(1809) Q — *Sri P. Mahendranath* (*Nagarkurnool - Reserved*) Will the Hon'ble Minister for Education be pleased to state

(a) the amount of donations collected from the public by the President of the Education Committee of Nagarkurnool for the construction of the building for the Government High School, at the said place ,

(b) whether it is a fact that a major part of the donation was misappropriated by the President,

(c) if so, the action taken by the Govt. thereon,

(d) the reasons for the delay in respect of the construction of the said school building ?

*Sri S. B P. Pattabhi Rama Rao* . (a) Rupees one thousand and six hundred.

(b) There is no information whether the said President has misappropriated the amounts.

(c) The District Educational Officer, Mahboobnagar, is enquiring into the matter.

(d) The school building is being constructed by P. W. D and the Education Committee The work is in progress.